మడిసితో. 'ఆ! కాత్తె, నయంవేనా?' అందా మడిసి తలుపోరగా సేసుకుని. 'ఆ, మళ్లీ కనిపిత్తాగా!' అనేసి ముందుకు నడిశాడు నాంచేరు. 'మళ్లీ పీరు బజార్న పడ్డనే!' అంటూ మోతాబ్బాయిబు.

'ఏంరోవ్, నాంచేరూ. బాగుణ్ణట్టేనా?' ఆ నెంకట్సుబ్బయ్యగారు. అని ఓవిదానేంటి, ఆనాటికి మళ్లీ నాంచేరు నాలుగు యీదులా నలుగుర్నీ సూత్తా, పూరాసన సందులుగొందులా పీలుత్తా వుసారుగా తిరుగుతుండాడు.

'నాంచేరయ్యోవ్'

ఎనక్కి తిరిగి సూశాడు నాంచేరు, ఎవరబ్బా అంటా పరీచ్చగా- కడాకు పోతులూరి జంగవోం రబ్బాయిని గురుతుపట్టి, 'బాగుండా వంటియ్యా, జంగవయ్యా?'

'ఎన్నాలకు ఎన్నాలకు నాంచారయ్యా? నూ శాన్నాలు కాయలా బడ్డావంట! యీ మద్దెనే మామునుసుబోరు నీ యిసయం అంటంటే యిన్నా. వాసిదీనెమ్మ. నువ్వు ఆ సివర్న ఏం యుద్దెం ఆడావు, నాంచారయ్యా! యిప్పటికీ కల్లముంగ లాడ్తుండ దామాట! రకతం కక్కిందన్నారంటే నమ్ము. నాలుగేళ్లు కాలేదంటా వుప్పటికి?'

'కాలా మరీ! ఆడ మనోరంత బాగుండారుగా? మళ్లీ ఎటన్నా బయల్లెల్లక తప్పేటట్టులా. ఏదీ, యీ మద్దె మత్తిరంలేక యాడకీ కదలకనే పోతినీ!'

'యిదుగో, నాంచారయ్యోవ్? యీ సంకురేత్తిరిముంగలగా మా పూరోసారి నూ రాల్సిందే, సెప్పొద్దూ!'

'ఆం రాకేంసేత్తాంలే, బతికిబాగుండాల గాని?'

'అట్ట కాదులే, నూ రాల్సిందే! ఆడ్డాకెందుకూ. నూ కుశాలగుండావని మా మునుసుబోరింటే గాలిపడగల్లా గొదల్డా, మోతాబ్బాయిబుల్నీయాల కల్లా? హుంహుం! నవ్వొచ్చుద్ది వుప్పుడుకీ, ఆడాద మీ ఆసిగం తలసకుంటంటే! మీ మిటాంతావున్నట్టేగా? యిదుగో, యీపనేందో సూసుకుని ఇయ్యాలే ఎల్లనూ మావూరూ? నీకెందు కాడ గబ్బులెగుపుతాగా!'

* * *

"ఒరే. నే నేది కాదంటారా, అక్కులూ? కాయలాపడ్డానక పేసీలొచ్చినై గాని-అస లెందుకు రావాలంటా? ఎన్నాలు ఆటలాల్లేదూ. ఎన్నాలు ఓరి కోరు సరసంగా పాలేదు? ఎంత సెడ్డా, నే నీకు మావంనే గదంట్రా! ఒకేల రానే ఒచ్చినైరా. పేసీలూ? నేను నీకు మావంనే కదంట్రా? పోతులూరు మునిసీబు

